Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com బుధవారం 23 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 209 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

కాశ్మీర్ దాడి ఉగ్రవాదులను

## వదిలే ప్రసక్తి లేదు

హోంమంత్రి అమిత్ షాకు

మోడీ ఫోన్

ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, అమిత్ షా



02 లో

## ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని

మిగతా 2లో



## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

● మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ- ● భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):



హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు.



## రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.



## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు

ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత

సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు

ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ)

తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదల య్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు.



## చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

- గద్దర్ అవార్డుల ఏర్పాటు

అందుకే: భట్టి

మిగతా 2లో



## హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

అణుదాడి మృతులకు నివాళి

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు.

'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు-బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు-గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు.



లగచర్ల బాధితులకు

## న్యాయం చేయాలి

- కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు
- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పడు తప్ప చేసిన వారిని వదిలిపెట్టం
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక

02 లో



## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

- జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ

న్యూఢిల్లీ,ఏప్రిల్22(తెలంగాణ వీణ)

ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు.



మిగతా 2లో

## ప్రజల చెంతకు ప్రభుత్వం

భూ భారతి తో సమస్యలకు పరిష్కారం

పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం ఎంపిక

భూమికి భద్రత కల్పించనున్న భూ భారతి

ఎన్నో ఏళ్లుగా లక్షలల్లో పేరుకు పోయిన భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నది

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



02 లో

## కాశ్మీర్ ఉగ్రదాడిపై తీవ్ర దిగ్భ్రాంతి

తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి ముర్ము

ఇది హేయమైన చర్య అన్న మంత్రులు

న్యూఢిల్లీ,ఏప్రిల్22(తెలంగాణ వీణ)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని అత్యంత హేయమైన ఘటనగా పేర్కొన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోస్ట్ చేశారు.

మిగతా 2లో

# నిన్న బిఆర్ఎస్ పార్టీలోకి నేడు కాంగ్రెస్ పార్టీలోకి

**తెలంగాణ వీణ/ చేగుంట**

ఉమ్మడి చేగుంట నార్సింగి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కోఆర్డినేటర్ రాజా గౌడ్ ఆధ్వర్యంలో సొంతా గూటికి చేరుకున్న కండ్లకోయ శ్రీకాంత్ మరికొందరు నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు కార్యకర్తకు ఇష్టం లేకుండా పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు శ్రీకాంత్ మాట్లాడుతూ నాకు ఇష్టం లేకుండా బలవంతంగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పేరని వారు ఆరోపించారు అందుకే నేను కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని మంచి పనులకు ఆకర్షితులై మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోవర్ధన్, నార్సింగి పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాచి, ఫిషర్ మాన్ మండలాధ్యక్షుడు సుధాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ టెలికాం మెంబెర్ రాజేష్, జహీర్, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తోన్నారు. గత రెండు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం స్వామి వారికీ సుప్రభాత సేవ, వేదపారాయణం, శ్రీ లక్ష్మీ సుదర్శనహోవనం అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల కళ్యాణోత్సవాన్ని పుర నాయకులు, ప్రజలు, భక్తుల సమక్షంలో కన్నుల పండువగా జరిగినది. ఆలయ నూతన ధర్మకర్తలు, ఈవో కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. వేడుకలో కాప్రా మండల తహసీల్దార్ సుచరిత ,కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగశేషు, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ,కార్యదర్శి శ్రీకాంత్ , ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు మల్లారెడ్డి , బాబురావు , సత్యనారాయణ, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, వినోద్ కుమార్, ఆలయ క్లర్క్ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, హరి, నాగరాజు,శివకుమార్, ప్రదీప్, అలీ, ముస్తఫా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఆకుల సంతోష్, మనోజ్, అజీజ్,నాయకులు అరుణ్ కిరణ్, అజయ్, విజయ్,అభి, గౌతమ్, వినయ్,అంజయ్య, కుమార్, మహేష్, సత్యనారాయణ, సత్తయ్య,దశరథ్, న్ కుమార్ లు పాల్గొన్నారు






# 24 నుంచి చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు...





## వేడుకలకు సర్వం సిద్ధం....


తెలంగాణవీణ, కీసర బీ కీసర మండలం చీర్యాల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుంచి 27 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 24 తేది గురువారం నుండి 27ఆదివారం వరకు ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు జరగనున్నాట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ తెలిపారు. 24 న ఇంటి వద్ద నుంచి చీర్యాల గ్రామం లో ఊరేగింపు గా స్వామి దేవాలయానికి చేరుకుంటారు. 25 శుక్రవారం రోజున స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం ,విశ్వక్సేన పూజ ,పుణ్యావచనం ,రక్షాబంధనం ,అఖండ జ్యోతి స్థాపన ,అంకురార్పణ ,అగ్ని ప్రతిష్ట, సుదర్శన నరసింహయాగం, 26శనివారం ఉదయం 10 గంటలకు శ్రీ యాదాద్రి ప్రధానార్చకులు నల్లం దిగులు నృసింహ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ ఫౌండర్ ,చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహెూత్సవం, 27 ఆదివారం రోజు మహా పూర్ణాహుతి,శతఘటాభిషేకం ,అలంకరణ ,పంచహారతులు చక్రస్నానం తో ఆలయ బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో మూడు రోజుల పాటు శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమంతో పాటు , ప్రతి రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. మంచినీటి సౌకర్యం ,చలువ పందిర్లు, మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ తెలిపారు.



# బీఎస్సీ చదువుతున్న విద్యార్థిని అదృశ్యం

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓయూ పీఎస్ పరిధిలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని అదృశ్యమైంది. కుషాయిగూడలోని తులసి నర్సింగ్ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతూ తార్నాకలోని సురక్ష హాస్పిటల్లో ట్రైనింగ్కు హాజరవుతుండేది. విద్యార్థిని స్వస్థలం సంగారెడ్డి జిల్లా. నెల రోజుల పాటు సెలవులు ఉన్నాయని, ఇంటికి వస్తున్న అని తల్లిదండ్రులకు చెప్పిన శ్రీలత అక్కడికి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఓయూ పీఎస్లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.



# చేగుంట మండలం ఇబ్రాహీంపూర్ కిష్టాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్లు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ చేగుంట**

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన 8 లక్షల కిష్టాపూర్ 10 లక్షలు రూపాయల సిసి రోడ్ల పనులను ప్రారంభించిన మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మొజామిల్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కన్యరం కౌంశెట్టి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, సంతోష్ యాదవ్, బోనాల గ్రామ అధ్యక్షులు రమేష్ తదిరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ రజతోత్సవాల చలో వరంగల్ బహిరంగ సభకు విస్తృత ప్రచారం

**తెలంగాణ వీణ/తార్నాక:**




బిఆర్ఎస్ రజతోత్సవం నేపథ్యంలో ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభ చలో వరంగల్పై బిఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ బిఆర్ఎస్ మహిళా ఇంచార్జి స్టాలిన్ కృష్ణవేణి ఆధ్వర్యంలో చలో వరంగల్ భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27. జై కేసిఆర్ అంటూ గోడలపై రాతలు రాసారు(వాలైటింగ్) ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధించిన కేసిఆర్ నాయకత్వాన్ని ఈ తెలంగాణ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని తెలియజేశారు. మళ్లీ బాపు రావాలంటూ ఆకాంక్షించారు. వరంగల్ సభకు సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ నాయకత్వంలో అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నామన్నారు. కావునా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచి బహిరంగ సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పి. వేణుగోపాల్రెడ్డి, సీనియర్ నాయకులు సునీల్ ముదిరాజ్, జింకల మల్లేష్, నాగులు, మల్కరి పద్మ, మహేశ్వరీ తదితరులున్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వహించాలి

## పొన్నాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు గులాం ముర్తుజ పదవి విరమణ

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 21 :**

అంకిత భావంతో విధులు నిర్వహించిన్నప్పుడు ప్రజల గుండెల్లో చిరస్తాయి గా నిలిచి పోతారని మండల విద్యాధికారి కమలాకర్ అన్నారు. శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహించిన గులాం ముర్తుజ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో గులాం ముర్తుజ పదవి విరమణ సన్మాన సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదన్నారు. చిన్న నాటి నుండి విద్యా బుద్దులతో పాటు మంచి చెడులు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, మాజీ ఎంపిటిసి మౌనిక శివవరప్రసాద్, మాజీ మండల విద్యాధికారి వసంత కుమారి, మూడుచింతలపల్లి విద్యాధికారి బాగ్యమణి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు అనుమంత్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, సుబ్బరావు, శ్రీనివాస్, ప్రభాకర్, ఉపాధ్యాయులు మహేష్, గోపాల్, శ్రీధర్, వికటరెడ్డి, తిరుమలేష్, కుమార్, రాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.





# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

## జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్దం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫీల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

## రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు - తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం



పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

# పట్టువదలని విక్రమార్కుడు సాయిచైతన్య

## - ఆరేళ్ల కష్టానికి ఫలితం దక్కిం-చిన ఆదిలాబాద్ బిడ్డ

## -వరంగల్ సాయిశివాణికి 20 వ ర్యాంక్

ఆదిలాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

జీవితంలో సక్సెస్ అనేది ఊహించినంత ఈజీగా రాదు. ఊరికే ఎవరూ సక్సెస్ అయిపోరు. గోల్ ఎంత పెద్దదైనా దానికి తగిన ప్లానింగ్, ఇంప్లిమెంటేషన్, ఎగ్జిక్యూషన్ ఉంటేనే విజయం సొంతం అవుతుంది. లక్ష్యం కోసం ఒకటి రెండు సార్లు ప్రయత్నించి ఇక మనతో కాదులే అని ట్రాక్ మారేవాళ్లే ఎక్కువగా ఉంటారు. కానీ ఎంచుకున్న లక్ష్యంపైనే గురిపెట్టి చావో రేవో తేల్చుకునేలా పోరాటం చేసేవారినే విజయం వరిస్తుంది. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సాయి చైతన్యది కూడా ఇదే స్టోరీ. తండ్రి కానిస్టేబుల్. తల్లి టీచర్. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. పోరాడి చివరికి ఆల్ ఇండియా స్థాయిలో సత్తా చాటాడు. హా.. ఏముందిలే.. తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులు.. డబ్బు, సౌకర్యాలు ఉంటాయి.. జాబ్ కొట్టడం పెద్ద కష్టమేం కాదు అనేవాళ్లు ఉండవచ్చు. కానీ అదెంత కష్టమో ఒక్కో ర్యాంకర్‌ను కదిపితే తెలుస్తుంది. ఎక్కడా డైవర్ట్ కాకుండా.. క్రమపద్ధతిలో హార్డ్ వర్క్, స్మార్ట్ వర్క్ చేయడంలోనే ఉంది సక్సెస్. అదే చేసి చూపించాడు సాయి చైతన్య. సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 68వ ర్యాంక్ సాధించిన సాయి చైతన్య ఆదర్శంగా నిలిచాడు. సివిల్స్ లో 68వ ర్యాంకు రావడం నా ఆరేళ్ల కష్టానికి దక్కిన ఫలితం. ఎంతో కష్టపడి చదివాను.. ఐదుసార్లు విఫలమయ్యాను. ఎక్కడా నిరుత్సాహపడలేదు. పట్టు వదలలేదు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల ఆశీస్సులతో ఈ విజయం సాధ్యమైంది. అదిలాబాద్ గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన నాకు క్లిష్ట పరిస్థితులు తెలుసు. మాది ఉట్నూర్ దగ్గర చిన్న ఏజెన్సీ ప్రాంతం. ఫెయిల్ అయ్యానని నిరుత్సాహ పడకుండా కృషి చేశా. విజయం సాధించా. 68 ర్యాంక్ వస్తుందని నేను అనుకోలేదు. రిజల్ట్ రావడం చాలా హ్యాపీగా ఉంది. పేదల కోసం గవర్నెన్స్ లో భాగం అవుతా. మా తండ్రి కానిస్టేబులు.. అమ్మ గవర్నమెంట్ టీచర్. వారి ప్రోత్సాహంతో ఈ విజయం సాధించానని సాయి చైతన్య తెలిపాడు. యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షల ఫలితాలల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. కానిస్టేబుల్ కొడుకు కలెక్టర్ ఉద్యోగానికి ఎంపిక కావడంపట్ల రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.సివిల్స్ ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కానిస్టేబుల్ కొడుకు సివిల్స్ కు ఎంపిక కావడంతో జిల్లా వ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు చెందిన హేడ్ కానిస్టేబుల్ జాదవ్ గోవింద్ కొడుకు చైతన్య జాదవ్ సివిల్స్ లో 68 ర్యాంక్ సాధించాడు. దీంతో ఉట్నూరులో ఆనందోత్సవాలు మొదలయ్యాయి. తండ్రి కానిస్టేబుల్ అయినప్పటికీ కొడుకు కష్టపడి కలెక్టర్ కు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. సాధారణ కానిస్టేబుల్ కొడుకు కలెక్టర్ కావడం గర్వకారణం అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యూపీఎస్సీ ఫలితాల్లో వరంగల్ కు చెందిన ఇట్టబోయిన సాయిశివాణి జాతీయ స్థాయిలో 11వ ర్యాంక్ తో సత్తా చాటింది. వరంగల్ నగరంలోని ఇట్టబోయిన రాజ్‌కుమార్, - రజితల ప్రథమ పుత్రిక ఇట్టబోయిన సాయిశివాణి జాతీయస్థాయిలో టాప్ 20 ర్యాంకు సాధించి గర్వకారణంగా నిలిచింది. జాతీయ స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్ల శ్రమకు తగిన ఫలితం దక్కిందని, తమ కూతురు కలెక్టర్ కాబోతుందంటూ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అమిర్ డ్రీమ్ ప్రాజెక్ట్..మహాభారతం

## త్వరలోనే పట్టాలకెక్కిస్తానన్న నటుడు

ముంబై,ఏప్రిల్22(తెలంగాణ వీణ):



'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటు-న్నట్లు- వెల్లడించారు. రామాయణ, మహాభార పురాణ ఇతిహాసాలకు ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అఇతే ప్రజల్లో నాటుకున్న భావాలకు భిన్నంగా సినిమాలు తీస్తే బొక్కబోర్లా కొడతారు. ఆదిపురుష్ అందుకే ఫ్లాప్ అయ్యింది. చారిత్రక ఛావా విజయం కూడా మనం గమనించవచ్చు. ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.ఈ క్రమంలో మహా భారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల అని అమిర్ ఖాన్ అన్నారు. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నట్లు వెల్లడించారు. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని కూడా తెలిపారు.ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. దీని విషయంలో బాధ్యతతోపాటు- భయం కూడా ఉందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్‌తో భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటు-న్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

# మాజీ ఎమ్మెల్యే రమేశ్‌పై ఫిర్యాదు

## పౌరసత్వం లేకున్నా పోటీపై చర్య తీసుకోండి : ఆది

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. భారత పౌరసత్వం లేకున్నా తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ- చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెన్నమనేనిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఇప్పటికే చెన్నమనేనిపై సీడీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు వివరాలు అందించడానికి బుధవారం తమ కార్యాలయానికి రావాలని ఆది శ్రీనివాస్‌ను పిలిచారు. తన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ హైకోర్టులో సవాల్ చేయగా... ఆయన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి కొట్టివేసిన విషయం తెలిసిందే. అంతేకాదు.. కోర్టు ఆదేశంతో పౌరసత్వంపై ఫిర్యాదు చేసిన ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ.5 లక్షలను చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం ఆ నగదును చెన్నమనేని డీడీ రూపంలో అందజేశారు.

# కమలాపురం కేసు కొట్టివేత కు పాడి పిటిషన్

## తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

కరీంనగర్ జిల్లా కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన కౌశిక్‌రెడ్డి.. ఓటర్లు తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. దీనిపై ఎన్నికల నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమలాపురం పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు నిర్వహించి అభియోగపత్రం దాఖలు చేశారు. రాజకీయ కక్షల కారణంగానే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆత్మహత్య పేరుతో ఎన్నికల ప్రచారసభలో ఓటర్లను బెదిరించారని ప్రభుత్వ తరఫు న్యాయవాది అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకే నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సాక్షులుగా ఓటర్ల వాంగ్మూలాన్ని ఎందుకు నమోదు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

## శక్తిదూబె ఫస్ట్ ర్యాక్సాధిం-చిన శక్తి దూబె

## పలుర్యాంకులతో ఎన్నికైన తెలుగుతేజాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్22(తెలంగాణ వీణ):

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మొయిన్స్ నిర్వహించింది. మొయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

# కాశ్మీర్‌లో మరోమారు పెట్రేగిన ఉగ్రవాదులు

## పర్యాటకులపై కాల్పులు: ముగ్గురు మృతి

**శ్రీనగర్,ఏప్రిల్22(తెలంగాణ వీణ):**

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోమారు పెట్రేగి పోయారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు మృతి చెందగా, 9మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది. ప్రత్యక్షసాక్షుల ప్రకారం.. పర్యటకులపై అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు- తెలిసింది. దీంతో అనేక మందికి గాయాలయ్యాయి. నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారని ఓ బాధిత మహిళ ఫోన్‌లో తెలియజేసింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ.. ఆసుపత్రికి తరలించాలని వేడుకున్నారు. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమై భద్రతా బలగాలను అక్కడకు తరలించినట్లు- స్థానిక పోలీసులు పేర్కొన్నారు. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పహల్గాం ఆసుపత్రిలో 9 మంది బాధితులు చేరారని, వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. 38 రోజుల పాటు- కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది.

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

**ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి**

**రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి**

**జయపుర,ఏప్రిల్22(తెలంగాణ వీణ):**

భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమ ఉత్పత్తులపై 52 శాతంసుంకం విధిస్తున్నందున, తాము 26శాతం సుంకం విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు- వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరేందుకు తగిన సమయం లభిస్తుందని అప్పట్లో అభిప్రాయం వ్యక్తమైంది. అనుకున్నట్టుగానే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. వాన్స్ రాకతో ఇరు దేశాల మధ్య ఉన్న పొరపొచ్చాలు తొలగిపోనున్నాయని భావిస్తున్నారు.



# తల్లి లేకున్నా తండ్రి ప్రోత్సాహం

## ఐఎఎస్ రెండో ర్యాంకర్ హర్షిత

**న్యూఢిల్లీ,ఏప్రిల్22(తెలంగాణ వీణ):**

యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో గుజరాత్‌కు చెందిన హర్షిత గోయల్ రెండో ర్యాంకుతో సత్తా చాటారు. సివిల్స్‌లో ఇంత అద్భుత విజయం సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. తన కుటుంబం నుంచి తానే మొదటి సివిల్ సర్వెంట్ కాబోతున్నానన్నారు. సివిల్స్ లక్ష్యం వైపు ప్రయాణంలో తన కుటుంబం నుంచి ఎంతో మద్దతు లభించిందని ఆమె తెలిపారు. తల్లి లేకపోయినా.. తన తండ్రి అన్ని విధాలుగా ఎంతగానో ప్రోత్సహించారని ఈ సందర్భంగా హర్షిత గుర్తు చేసుకున్నారు. తన స్నేహితులూ సపోర్టు చేశారన్నారు. ప్రజల జీవితాల్లో, మరీ ముఖ్యంగా మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఐఏఎస్ కావాలనుకుంటు-న్నట్లు- ఆమె వెల్లడించారు. మరోవైపు, సివిల్స్‌లో తమ కుమార్తె శక్తి దూబే ప్రథమ ర్యాంకు సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తల్లి ప్రేమ దూబే మాట్లాడుతూ.. దేవుడి ఆశీస్సుల వల్లే తన కుమార్తె ఇంత గొప్ప విజయం సాధించిందన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిందని తెలిపారు. ప్రస్తుతం శక్తి దూబే దిల్లీలో ఉందని.. బుధవారం ఇంటికి వస్తుందని ఆమె తెలిపారు. తన కుమార్తె విజయంలో తాను పోషించిన పాత్ర కేవలం అవసరమైన వాటిని అందుబాటు-లో ఉంచడం ఒక్కటేనని శక్తి దూబే తండ్రి దేవేంద్ర కుమార్ దూబే అన్నారు. భగవంతుడి ఆశీస్సులు, కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ ఫలితాల పట్ల ఎంతో సంతోషంగా ఉన్నట్లు- చెప్పారు. తాను పోలీస్ శాఖలో పనిచేస్తుండటంతో ఎక్కువగా బయటే ఉంటానని.. కుమార్తె విజయంలో తన భార్య పాత్రే ఎక్కువంటూ చెప్పుకొచ్చారు.


# ఇంటర్ ఫలితాలో సత్తా చాటిన కేజీబీవీ

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో పి.హాశ్విత కేజీబీవీ మరిపల్లి వేములవాడ గ్రామీణం పి.హాశ్విత(974), బైపీసీ లో కేజీబీవీ సిరిసిల్ల కే.వైష్ణవి(982), సీఈసీలో తంగళ్ళపల్లి కేజీబీవీ ఏ. అశ్విని( 913), సిహెచ్ రేష్మ, (968) మార్కులు సాధించారు.. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ కే.లహరిక 457/470 కేజీబీవీ రుద్రంగి, బైపీసీలో ఎన్. సుష్మిత 424/450 కేజీబీవీ మరిపల్లి, సీఈసీలో జె. రమ్య 454/500 కేజీబీవీ తంగళ్ళపల్లి మరియు ఎంపీహెచ్డబ్ల్యూ లో కె. అర్చన 487/500 కేజీబీవీ తంగళ్ళపల్లి మార్కులు సాధించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం మొత్తం 356 మంది విద్యార్థినిలు హాజరవగా 301 మంది ఉత్తీర్ణత సాధించారు.. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 260 విద్యార్థినిలు హాజరవగా 193 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి జనార్దన రావు అభినందించారు.









# కృష్ణ మాగనూర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం

**సంస్థగతంగా పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పని చేయాలి**

**తెలంగాణ వీణ న్యూస్ కృష్ణ...**

**నారాయణపేట జిల్లా**

మాగనూర్ మండల కేంద్రం లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయంలో ఉమ్మడి మండలాల అధ్యక్షుడు నల్లే నర్సప్ప అధ్యక్షతన మంగళవారం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం జిల్లా శాఖ పిలుపు మేరకు నూతన ఉమ్మడి మండల కార్యవర్గ ఎన్నిక గురించి చర్చించి తుది నివేదికను ఇంచార్జి కర్నె స్వామి అందించారు. ఈ సమావేశం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో బీజేపీ కీ ఉన్న ఆదరణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియపరిచి స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్,మాజీ మండల అధ్యక్షుడు జయనంద రెడ్డి, గొల్ల నారాయణ, అశోక్ గౌడ్, దండు రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఇన్చార్జి సమక్షంలో చేరికలు

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

కమ్మర్పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన దూదేకుల సంఘం సభ్యులు సుమారు 50 మంది, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. రేవంత్ రెడ్డి పాలనపై ఆకర్షితులై, చేరినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి**

**నిజామాబాద్ బ్యూరో**



భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మంగళవారం ముప్కాల్ మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. సాదా బైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతుందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణ చేయని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవగాహన ఏర్పర్చుకోవాలని, వారికి ఉన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మే మొదటి వారం నుండి గ్రామాలలో సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. కాగా, అంతకుముందు మెండోరా మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని రైతులకు భుభారతి చట్టంలోని కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు అవకాశం**

**ఈ నెల 30లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ**

**వర్తింపు:కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు, ప్లాట్ల రెగ్యులరైజేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారందరూ నిర్ణీత గడువు లోగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 30వ తేదీ నాటితో ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు ముగుస్తుందని, దానిని పొడిగించబోమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అర్హులైన వారందరు ఎల్ ఆర్ ఎస్ రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని గుర్తు చేశారు. ఎఫ్.టి.ఎల్, నిషేధించిన సర్వే నెంబర్లు మినహా ఎల్.ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న అందరికీ రెగ్యులరైజేషన్ రుసుము నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రుసుము ఎంత అనేది ఎవరైనా తమ సెల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి పరిశీలించుకోవచ్చని అన్నారు. ఫీజు చెల్లించేందుకు అర్హత ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 30వ తేదీలోగా నిర్ణీత రుసుము చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని తెలిపారు. రుసుము చెల్లించిన వారి దరఖాస్తును అధికారులు పరిశీలించి వెంటదివెంట అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అనేక మంది తమ ప్లాట్లను, అనధికార లే ఔట్లను రాయితీతో కూడిన రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకున్నారని అన్నారు. అనధికారికంగా లేఅవుట్లు చేసి, అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన వారికి మిగతా ప్లాట్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని కలెక్టర్ సూచించారు.ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కూడా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అర్హులైన వారందరు ఏప్రిల్ 30వ తేదీ లోపు క్రమబద్ధీకరణ చేసుకోవాలని,,ప్రభుత్వం కల్పించిన రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే ఈ గడువు మార్చి 31తో ముగియగా, ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు పొడిగించిందని అన్నారు. రాయితీ వర్తింపునకు ఇదే చివరి అవకాశం అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి

## ఎస్పీ మహేష్ బి. గితే

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి సిరిసిల్ల**

వేసవిలో పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఊళ్లకు వెళ్లే వారు,ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. వేసవి కాలంలో జరిగే చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని, రాత్రి వేళల్లో గ్రామాల్లో పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని, ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఊరికి వెళ్తున్నప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవడం క్షేమాం. బీరువా తాళాలు తమవెంట తీసుకొని పోవాలని, ఊరికి కానీ, యాత్రలకు వెళు న్నట్సోలు షల్ మిడియాలో పోస్ట్ చేయరాదని, విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదని, ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చు. ఇంటిలోపల మరియు బయట లైటు వేసి వుంచాలి. అపార్ట్మెంట్లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ ను తప్పక ఏర్పాటు చేసుకోవాలి. సంబంధిత పోలీస్ స్టేషన్, విపిఓ/డబ్ల్యూపిఓ కానిస్టేబుల్ సమాచారం ఇవ్వగల్గి, అట్టి అధికారుల మొబైల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.ప్రజలు పోలీసులు సమన్వయం కలిసి పనిచేస్తే చోరీలను నియంత్రించుకోగలము. ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి.ఎవరైన కాలనీలోని, ఆపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక పోలీస్ లేక డయల్ 100, సమాచారం అందించగలరని ప్రజలకు సూచించారు.



# ఇంటర్ ప్రతిభావంతులకు అన్వేష్ రెడ్డి సన్మానం

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలో జరిగిన భూభారతి పై అవగాహనా సమావేశం వేదికపై రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఫలితాల్లో 467, 459 మార్కులు సాధించిన కుందరపు మనీష్ చంద్ర, సారికలను సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణమాగనూర్ మండలాల బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల (ట్రాస్మా)

## సంఘం అధ్యక్షుడిగా జకరయ్య ఎన్నిక

**తెలంగాణ వీణ న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

తెలంగాణ రికగ్నిషన్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్( ట్రస్మా) రాష్ట్ర మరియు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కృష్ణమాగనూర్ ఉమ్మడి మండలాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సింలు( అడ్వకేట్ ) అంజిరెడ్డి తిరుపతి రెడ్డి రాఘవేంద్ర సాయి జ్యోతి వెంకటయ్య గారి ఆధ్వర్యంలో ఎన్నికైనట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా శ్రీ శ్రీ పంచమసిద్ధ లింగేశ్వర స్వామి నేరడుగం, డాక్టర్ చీర లింగేశ్వర స్వామి చేగుంట,గౌరవ సలహాదారుడిగా ప్రహ్లాద రెడ్డి మాగనూర్, అధ్యక్షుడిగా జకరయ్య మేరీ మెమోరియల్ స్కూల్ గూడెబల్లూర్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సురేష్ స్వామి చేగుంట మరియు మధుసూదన్ మాగనూర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఆచార్య కృష్ణ , కార్యదర్శి కృష్ణయ్య కొత్తపల్లి, కోశాధికారిగా బి. కృష్ణ గూడెబల్లూర్, న్యాయ సలహాదారుడిగా నర్సింలు హైకోర్టు అడ్వకేట్ , ఈసీ మెంబర్ గా శివరాజ్ పాటిల్ కృష్ణ, సాంస్కృతిక క్రీడా అధికారిగా సత్యనారాయణ గూడెబల్లూర్, భీమ్ రెడ్డి గూడెబల్లూర్, బసవరాజ్ చేగుంట, మహిళ విభాగ ప్రతినిధి విద్య గూడెబల్లూర్, స్వాతి నేరడగం, వనిల శ్రీనివాస్ మాగనూర్ లు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన నూతన కమిటీకు శాలువా పూలమాలతో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తాయప్ప జీవన్,వివిధ కరస్పాండెంట్ మిత్రులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీసీ ద్వారా కలెక్టర్లతో సమావేశం

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన, హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చందుర్తి మండలం నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. పొంగులేటి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను




తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

# భూభారతిపై రైతులకు అవగాహన కలిగించిన అదనపు కలెక్టర్

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రం ఎంకే గార్డెన్ లో మంగళవారం నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రైతులకు ప్రజలకు భూభారతి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధరణి, భూ భారతి కి మధ్య వ్యత్యాసాలు, దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా భూ భారతిలో పొందుపరచిన అంశాలపై అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో నెలకొన్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. మనుషులకు ఆధార్ నెంబర్ మాదిరిగా భూములకు భూధార్ నెంబర్ ఇస్తారని వెల్లడించారు. రైతులు భూముల సమస్యలు సూచనలను సలహాలను అడిగి తెలుసుకున్నారు, కార్యక్రమంలో ఆర్డీవో రాజా గౌడ్, తాసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.




# జైనథ్,బేలా మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## ఎంపీ జి.నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా,జైనథ్,బేలా మార్కెట్ యార్డులో మంగళవారం ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలిసి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.క్వింటాలు 3371 రూ.లు ధరతో కొనుగోలు ప్రారంభం జరిగింది. ప్రతి ఎకరానికి 14 క్వింటాళ్ల కొనుగోలు అనుమతి లభించింది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి జొన్నల కొనుగోలును వారు ప్రారంభించారు.రైతులు పండించిన పంటలకు మద్దతు కల్పిస్తు ప్రభుత్వాలు కొనుగోళ్లు చేస్తున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ ద్వారా గత సీజన్లో 25 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోళ్లు చేశామన్నారు.జిల్లాలో పరిస్థితులను బట్టి జొన్నల కొనుగోళ్లపై పరిమితిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు.దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాలు... 59.25 పాస్ ఇంటర్

## విద్య అధికారి రవికుమార్

**తెలంగాణ వీణ న్యూస్ ప్రతినిధిం నిజామాబాద్ బ్యూరో**



2024-25 విద్యా సంవత్సరానికి గాను గత మార్చి నెలలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో జిల్లాలో రెండవ సంవత్సరం విద్యార్థులు 59.25% ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో విద్యార్థులు 53.37% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కాగా బాలికల ఉత్తీర్ణత శాతం పైచేయిగా నిలిచింది. మొత్తం బాలికలు రెండవ సంవత్సరంలో 70% మంది ఉత్తీర్ణులు కాగా, బాలురు 45 శాతం ఉత్తీర్ణత సాధించారు.అలాగే మొదటి సంవత్సరంలో బాలికలు 64% సాధించగా బాలురు 41 శాతం ఉత్తీర్ణత సాధించారు.నిజామాబాద్ జిల్లాలో రెండవ సంవత్సరం జనరల్ కోర్సులలో మొత్తం విద్యార్థులు 13,945 మంది హాజరు కాగా వీరిలో 8,117 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 7,657 మంది హాజరుకాగా 5,309 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా బాలురు 6,288 మంది పరీక్షలకు హాజరు కాగా 2,808 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే రెండవ సంవత్సరం ఒకేషనల్ లో మొత్తం 2,042 మంది విద్యార్థులు హాజరుకాగా 1,231 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 814 మంది పరీక్షలకు హాజరుకాగా 666 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 1,228 మంది పరీక్షలకు హాజరు కాగా 565 మంది ఉత్తీర్ణులయ్యారు.మొదటి సంవత్సరం జనరల్ కోర్సుల విద్యార్థులు మొత్తం 15,056 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 8,035 మంది ఉత్తీర్ణులు అయ్యారు. వీరిలో బాలికలు 8,074 మంది హాజరు కాగా 5,191 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా బాలురు 6,982 మంది పరీక్షలకు హాజరు కాగా 2,844 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 2,790 మంది పరీక్షలకు హాజరుకాగా 1,223 ఉత్తీర్ణులయ్యారు. కాగా బాలికలు 1,111 మంది హాజరు కాగా వీరిలో 756 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 1,679 మంది పరీక్షలకు హాజరుకాక 467 మంది ఉత్తీర్ణులయ్యారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన కృష్ణ విద్యార్థిని స్ఫూర్తిక

**తెలంగాణ వీణ న్యూస్ కృష్ణ. నారాయణపేట జిల్లా**



ఇంటర్మీడియట్ ఫలితాల్లో కృష్ణ గ్రామానికి చెందిన విద్యార్థిని సత్తా చాటింది. జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండలం తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న నారాయణపేట జిల్లా,కృష్ణ మండలం, కృష్ణ గ్రామానికి చెందిన అంజమ్మ భర్త తిమ్మన్న దంపతుల కుమార్తె స్ఫూర్తిక (974/1000) మార్కులు సాధించింది. ఉపాధ్యాయుల సహకారంతో విజయం సాధించానని విద్యార్థిని తెలిపింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పట్ల తల్లిదండ్రులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సొంతగడ్డ పిచ్ లపై వివాదాస్పద వ్యాఖ్యలు

## కామెంటేటర్లు భోగ్లే, డౌల్ లపై చర్యలు

ఐపీఎల్ కామెంటేటర్లు సైమన్ డౌల్, హర్షా భోగ్లే లపై అనధికార నిషేధం పడినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా కోల్ కతా నైట్ రైడర్స్ ఆడే మ్యాచ్ ల్లో ఈ ప్రభావం ఉండనున్నట్లు తెలుస్తోంది. కేకేఆర్ సొంతగడ్డ అయిన కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో వీరిద్దరి ప్రవేశానికి బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ పై గతంలో వీరిద్దరూ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సోమవారం గుజరాత్ టైటాన్స్, కేకేఆర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో వీరిద్దరూ కామెంటరీ ప్యానెల్లో కనిపించలేదు. గతంలో వీరు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈడెన్ లో మ్యాచ్ ల సందర్భంగా ఈ ఇద్దరు కామెంటేటర్లను నిషేధించాలని క్యాబ్ కార్యదర్శి నరేశ్ ఓజా లేఖ రాశారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతగడ్డపై ఆడుతున్న జట్ల విషయంలో వీరిద్దరూ గతంలో వ్యాఖ్యలు చేశారు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఆయా జట్లకు అనుకూలంగా పిచ్ ను రూపొందించాల్సిన బాధ్యత ఆయ క్రికెట్ సంఘాల క్యూరెటర్లదేనని డౌల్ వ్యాఖ్యానించాడు. స్టేడియాన్ని అద్దెకి తీసుకుని, కోట్లాది రూపాయలు ఫీజుల, ఇతర రుసుములను ఆయ జట్లు చెల్లిస్తుంటాయని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సొంతగడ్డకు మేలు చేకూర్చేలా పిచ్ ను రూపొందించాలని డౌల్ వ్యాఖ్యానించాడు. అలా వీలు కాకపోతే తమ వేదికపు వేరే చోటకి మార్చుకోవచ్చని సూచించాడు. ఒక సొంతగడ్డపై అనుకూలమైన పిచ్ రూపొందించాల్సిన బాధ్యత ఆయ క్రికెట్ సంఘాలదేనని భోగ్లే వ్యాఖ్యానించాడు. ఇలా జరగని నేపథ్యంలోనే కేకేఆర్ మ్యాచ్ లు ఓడిపోతోందని నర్మగర్భంగా వ్యాఖ్యానించాడు. ఒక సొంతగడ్డపై తమకు అనకూలంగా పిచ్ లు రూపొందించడం లేదని చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ జట్లు గతంలో ఆరోపించాయి. ముఖ్యంగా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ లను రూపొందించాలని కోరగా, క్యాబ్ క్యూరేటర్ సుయాన్ ముఖర్జీ అందుకు విరుద్ధమైన పిచ్ ను ఇచ్చాడని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే గతంలో అసహనం వ్యక్తం చేశాడు . వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్, మొయిన్ అలీ తదితర వరల్డ్ క్లాస్ స్పిన్నర్లు ఉన్న నేపథ్యంలో స్పిన్ కు అనుకూలమైన పిచ్ రూపొందించాలని కేకేఆర్ కోరుతోంది. అయితే బీసీసీఐ గైడ్ లైన్ల మేరకు పిచ్ ను రూపొందిస్తామని ముఖర్జీ పేర్కొంటుండటంతో ఈ తకరారు వచ్చింది. తాజాగా ఇది కామెంటేటర్లపై ఎఫెక్ట్ చూపించింది. ఒకపై ఈడెన్ లో కేకేఆర్ ఆడే మ్యాచ్ ల్లో డౌల్, భోగ్లే కామెంటరీ చేయకపోవచ్చని, అయితే క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్ కు మాత్రం వీరిద్దరూ కామెంటరీ చెప్పే అవకాశమున్నట్లు సమాచారం.




# రోహిత్ శర్మను చూసేందుకు భారీ ఎత్తున ఎగబడ్డ ఫ్యాన్స్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే మ్యాచ్ కోసం ముంబై ఇండియన్స్ జట్టు హైదరాబాద్‌కు చేరుకుంది. ముంబై ఇండియన్స్ ఆటగాళ్లకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మను చూసేందుకు ఫ్యాన్స్ భారీ ఎత్తున ఎగబడ్డారు. ముంబైకి రాజా అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. హైదరాబాద్‌లో రోహిత్ శర్మ క్రేజ్ మాములుగా లేదు కదా? అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.గతంతో రోహిత్ వర్మ డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. దాంతో అతనికి హైదరాబాద్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. ఒకవేళ డెక్కన్ ఛార్జర్స్ జట్టు కొనసాగి ఉంటే అతను ఆ జట్టు సారథిగా కొనసాగేవాడు. ఈ విషయాన్ని డెక్కన్ ఛార్జర్స్ విన్నింగ్ కెప్టెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. నగరానికి వచ్చిన ముంబై ఇండియన్స్ టీమ్‌కు హైదరాబాద్ పోలీసులు భారీ భద్రత కల్పించారు.బుధవారం ఉప్పల్ మైదానం వేదికగా జరిగే మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ అమీతుమీ తేల్చుకోనుంది. గత మ్యాచ్‌లో ముంబై చేతిలోనే ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉంది. అచ్చొచ్చిన హోమ్ గ్రౌండ్‌లో ముంబైని మట్టికరిపించి మళ్లీ విజయాల బాట పట్టాలనే పట్టుదలతో ఉంది.మరోవైపు హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్న ముంబై ఇండియన్స్.. అదే ఆధిపత్యం కొనసాగించాలనుకుంటోంది. రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం.. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే ఉప్పల్ వికెట్‌పై మ్యాచ్ జరగనుండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఈ మ్యాచ్ కోసం ఉప్పల్ స్టేడియం సిద్దమవుతోంది.

# ఆండ్రీ రస్సెల్‌పై అభిమానులు ఆగ్రహం



కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) విధ్వం సకర ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్‌పై అభి మానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎద్దులా ఉన్న రస్సెల్.. జోకర్‌లా మారడని మండిపడుతున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆండ్రీ రస్సెల్ దారుణంగా విఫలమయ్యాడు. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌లో రస్సెల్.. 4, 5, 1, 7, 17 , 21 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో ఐదు ఇన్నింగ్స్‌ల్లో 6 వికెట్లు తీసాడు.ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రస్సెల్..15 బంతుల్లో 21 పరుగులే చేసి వెనుదిరిగాడు. 199 పరుగుల లక్ష్యచేధనలో బాధ్యతాయుతంగా ఆడాల్సిన రస్సెల్.. కేవలం ఓ సిక్స్, మూడు బౌండరీలు బాది రషీద్ ఖాన్ బౌలింగ్‌లో స్టంపౌటయ్యాడు. బౌలింగ్‌లో ఒకే ఒక్క ఓవర్ వేసి 13 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ సీజన్‌లో అతని పేలవ ఫామ్ కేకేఆర్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. పంజాబ్ కింగ్స్‌తో 111 పరుగుల లక్ష్యాన్ని కేకేఆర్ చేధించలేకపోయింది. క్రీజులో ఉండి గెలిపించాల్సిన రస్సెల్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగి జట్టు ఓటమికి కారణమయ్యాడు.గత సీజన్‌లో 19 వికెట్లతో పాటు 222 పరుగులు చేసిన రస్సెల్‌ను కేకేఆర్ రూ. 12 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఒకప్పుడు ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపించిన రస్సెల్.. ఇప్పుడు భారీ షాట్లు ఆడేందుకే తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే రస్సెల్ పని అయిపోయిందని, అతన్ని తుది జట్టులో నుంచి తప్పించడం ఉత్తమమని ఫ్యాన్స్.. కేకేఆర్‌కు సూచిస్తున్నారు. ఈ సీజన్‌తోనే రస్సెల్ కెరీర్ ముగిసినట్లేనని, వచ్చే సీజన్‌లో అన్‌సోల్డ్‌గా నిలుస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రస్సెల్ కారణంగా కేకేఆర్‌కు రూ. 12 కోట్ల బొక్క అని అభిప్రాయపడుతున్నారు.ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్.. మూడు విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్స్ టేబుల్‌లో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఈ సీజన్‌లో కేకేఆర్ ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ 6 మ్యాచ్‌ల్లో ఐదు గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒక్క మ్యాచ్ ఓడినా.. ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. మూడు ఓడితే మాత్రం అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది.



# అభిషేక్‌కు యువీ స్ట్రిక్ట్ రూల్స్!

సన్‌రైజర్స్ యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ- మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్?కు మంచి బాండింగ్ ఉంది. తన కెరీర్?లో యువీది కీలక పాత్ర ఉందని అభిషేక్ ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పాడు. అయితే ఇదే విషయంపై యువరాజ్ తండ్రి యోగ్?రాజ్ మాట్లాడాడు. కెరీర్? ప్రారంభంలో అభిషేక్?ను యువీ ఎలా కంట్రోల్?లో పెట్టాడో తాజాగా పాల్గొన్న ఓ స్పోర్ట్స్? పాడ్?కాస్ట్?లో చెప్పుకొచ్చాడు. అభిషేక్?ను క్రమశిక్షణగా ఉంచడంలో యువరాజ్ శ్రద్ధ తీసుకున్నాడట. లేట్ నైట్ పార్టీలు, గర్ల్‌ఫ్రెండ్స్ అనే వాటికి తావు లేకుండా కఠిన నిబంధనలు పెట్టాడని యోగ్‌రాజ్ పేర్కొన్నాడు. సమయానికి పడుకోవడం, పొద్దన్నే నిద్ర లేవడం వంటివి అలవాటు చేశాడని చెప్పాడు. ఒక్కోసారి చెప్పినట్లు వినకపోతే వారిపై అరిచేవాడట కూడా.'అభిషేక్?ను తన తండ్రి కంట్రోల్ చేయలేకపోయాడు. కానీ, యువరాజ్ తనకు క్రమశిక్షణగా ఉండడం నేర్పించాడు. లేట్ నైట్ పార్టీలు, గర్ల్?ఫ్రెండ్స్? అనేవి లేకుండా తనను లాక్ చేశాడు. ఓ రోజు రాత్రి 9 అవుతున్నా అభిషేక్ పడుకోలేదని యువీకి తెలిసింది. వెంటనే అభిషేక్?కు ఫోన్ చేసి 'ఎక్కడ ఉన్నావు?' అని కోపంగా తనపై అరిచాడు. వెంటనే పడుకోవాలని లేదంటే తాను ఇంటికి వస్తానని భయపెట్టాడు. అలాగే అభిషేక్?ను రోజూ ఉదయం 5 గంటలకే నిద్ర లేపాలని తన తండ్రికి కూడా చెప్పాడు. అలా అతడి కెరీర్? విషయంలో యువీ ఎంతో శ్రద్ధ తీసుకున్నాడు' అని యోగ్?రాజ్ పేర్కొన్నాడు. బీసీసీఐ రీసెంట్?గా 2025- 26 సంవత్సరానికి సెంట్రల్ కాంట్రాక్ట్? లిస్ట్? ప్రకటించింది. ఇందులో అభిషేక్?కు చోటు దక్కింది. గ్రేడ్ సీ లోన చోటు లభించింది. కాగా, ప్రస్తుత ఐపీఎల్?లో అదరగొడుతున్నాడు. టోర్నీలో ఇప్పటికే ఓ సెంచరీ సహా 232 పరుగులు చేశాడు.

## కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఐదు గెలవాల్సిందే!!

ఐపీఎల్ 2025 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో కేకేఆర్ ఓటమిపాలైంది. గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన కేకేఆర్ 39 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 198 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 90), సాయి సుదర్శన్(36 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించగా.. జోస్ బట్లర్(23 బంతుల్లో 8 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, ఆండ్రీ రస్సెల్ తలో వికెట్ తీసారు. అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులే చేసింది. అజింక్యా రహానే(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 50) మినహా అంతా విఫలమయ్యారు. వెంకటేశ్



అయ్యర్(14), రింకూ సింగ్(17), ఆండ్రీ రస్సెల్(21), రమణ్‌దీప్ సింగ్(1) వైఫల్యం కేకేఆర్ కొంపముంచింది. గుజరాత్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్ సుందర్, సాయి కిషోర్ తలో వికెట్ తీయగా.. ప్రసిధ్ కృష్ణ, రషీద్ ఖాన్ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఇది కేకేఆర్‌కు ఐదో పరాజయం.






# ఆస్కార్ నిబంధనల్లో మార్పులు

## ఎఐ చిత్రాలకుకూడా అవార్డుల్లో చోటు

సరికొత్త నిబంధనలతో వచ్చేయేడు ఆస్కార్ వేడుక జరగనుంది. చిత్రాల ఎంపికలోనూ మార్పులు, చేర్పులు చోటుచేసుకోబుతున్నాయి. సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది, అలాగే ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు- అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ పక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటు-ందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటు-ందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీ-పడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.



# ప్రభాస్‌కు తల్లి కావాలనుంది

## అలనాటినటి జరీనావాహబ్ కోరిక

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్ జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ- వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటు-లతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరి-కై-న ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం మే నెలలో విడుదల కానుంది.



# మోహన్‌లాల్ తుడరుమ్..

## తెలుగు ట్రైలర్ విడుదల

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో విజయం అందుకున్న మలయాళ స్టార్ మోహన్ లాల్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్' ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం మలయాళంతో పాటు-తెలుగులో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేదు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. క్రైమ్ కామెడీగా ఈ చిత్రం రాబోతుంది.



# సందర్భ శుద్ధి లేని కమల్ వ్యాఖ్యలు

ఎంత పెద్ద నటీనటులు అయినా సరే మాట్లాడే ముందు కాస్త ముందు వెనక చూసుకోవాలి లేదంటే అనూహ్యంగా వివాదాల బారిన పడటం తప్పదు. తాజాగా తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ ఇలాగే త్రిషతో మాట్లాడి ఇప్పుడు ఇబ్బందుల పాలయ్యాడు. అసలు విషయం ఏమిటంటే మణిరత్నం డైరెక్ట్ చేసిన 'తగ్ లైఫ్' సినిమా రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాలో కమల్ హాసన్, త్రిషతో పాటు- శింబూ కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. సినిమా జూన్‌లోనే రిలీజ్‌కి రెడీ అవుతూ ఉండడంతో ఇప్పటికే ఒక సాంగ్ లాంచ్ చేశారు. తమిళంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకరు త్రిష ఫేవరెట్ ఫుడ్ గురించి అడిగారు. దానికి ఆమె బాయిల్డ్ బనానా అని చెబుతూ.. దానిని తమిళంలో ఏదో అంటారు, అది నోరు తిరగడం లేదంటూ చెప్పుకొచ్చింది. దానికి వెంటనే కమల్ హాసన్ కల్పించుకొని, పేరెంటో తెలియదు కానీ నోట్లో పెట్టుకోవడం మాత్రం ఇష్టం అంటూ కామెంట్ చేశాడు. అంతేకాకుండా వెంటనే చేత్తో ఆమె తొడ మీద చరిచాడు. ఆ వీడియో చూస్తే మాత్రం కమల్ హాసన్ డబుల్ మీనింగ్‌తోనే మాట్లాడాడేమో అనే ఫీలింగ్ కలుగుతుంది. ఆయనకు అలాంటి ఉద్దేశం లేకపోయినా, త్రిష వంక చూస్తూ ఆ మాటలు మాట్లాడడం, వెంటనే తొడ మీద చరచడం వంటివి దాన్ని తప్పు దోవ పట్టిస్తున్నాయని చెప్పాలి.





# రావుబహద్దూర్‌గా వస్తోన్న సత్యదేవ్

యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధ్ధంగా విచిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. దాదాపు రూ.25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీత్ మూవీ

## డైరెక్టర్‌గా బాగానే డిమాండ్ చేస్తున్న నీల్

దేవర' లాంటి ఒక బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓసినిమా తెరకెక్కుతన్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఇక ఎన్టీఆర్ లేకుండానే ప్రశాంత్ నీల్ రామోజీ ఫిల్మ్ సిటీలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు. ఇప్పుడు తదుపరి షెడ్యూల్‌లో జూనియర్ ఎన్టీఆర్ కూడా జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం మంగళూరులో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. సినిమాకు అత్యంత కీలకమైన ఈ షెడ్యూల్‌లో ఒక యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేయబోతున్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే..ఈ సినిమాకు ఎన్టీఆర్‌తో పాటు- ప్రశాంత్ నీల్ కూడా భారీ ఎత్తున రెమ్యూనరేషన్ అందుకోబోతున్నారు. హోంబాలే బ్యానర్ నుంచి బయటకు వచ్చి ప్రశాంత్ నీల్ చేస్తున్న మొదటి సినిమా కావడంతో కాస్త గట్టిగానే రెమ్యూనరేషన్ డిమాండ్ చేశాడని టాక్. దానికి మైత్రి మూవీ మేకర్స్ కూడా ఒప్పుకుంది. ఒక పక్క మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుండగా, హీరో తరఫున ఎన్టీఆర్ ఆర్ట్స్ కూడా సహ-నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుంది. సరిగ్గా ఇదే సమయంలో ఒక టాప్ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ అయిన టీసిరీస్ కూడా ఈ ప్రాజెక్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మేరకు, ఈ సినిమాలో టీసిరీస్ సంస్థ పెట్టుబడులు పెట్టినందుకు గానూ, నాన్-థియేట్రికల్ రైట్స్ దక్కించుకో బోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాజెక్టుల నుంచి మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు- టీసిరీస్ కలిసి పనిచేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలో వైల్డ్ కార్డ్ ఎంట్రీ- ఇచ్చినట్లు- తెలుస్తోంది.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written